**ఆకాశవాణి : : హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ: 02.06.2024** **సమయం: 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. తెలంగాణ 10వ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఈ రోజు ఘనంగా నిర్వహించారు. అవతరణ దినోత్సవ ముగింపు వేడుకలు కొద్దిసేపట్లో హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై జరుగనున్నాయి..

2.గ్రీన్ తెలంగాణ -2050 పేరుతో మూడు జోన్లుగా తెలంగాణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

3.తెలంగాణ పట్ల, ప్రజల పట్ల బీఆర్ఎస్ పార్టీ నిబద్ధతను, పార్టీ అధినేత చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు.

4.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ పదేళ్ల గడువు నేటితో ముగిసింది.

DAY - CM

-తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఈ రోజు ఘనంగా జరిగాయి. గన్ పార్క్ లోని అమరవీరుల స్మారకస్థూపం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమరవీరులకు పుష్పాంజలి ఘటించడంతో పాటు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

జాతీయ జెండాను ఎగురవేసి సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించి, ఆస్కార్ గ్రహీత ఎం ఎం కీరవాణి సంగీతం సమకూర్చిన జయ జయహే గీతాన్ని ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర గీతంగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తాము పాలకులం కాదని, రాష్ట్రానికి సేవకులమనీ, రాష్ట్రంలో ప్రజా పాలనను తీసుకొచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం గ్రీన్ తెలంగాణ- 2050 అనే ఒక సమగ్ర ప్రణాళికను రూపొందించిందని, ఈ ప్రణాళిక ప్రకారం, హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతాన్ని అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్ రోడ్డు వరకూ ఉన్న ప్రాంతాన్ని- సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగురోడ్డు నుంచి రాష్ట్ర సరిహద్దుల వరకూ ఉన్న ప్రాంతాన్ని గ్రామీణ తెలంగాణగా విభజించి ఈ మూడు జోన్లలో అభివృద్ధి ప్రణాళికలను త్వరలో ప్రకటిస్తామని ముఖ్యమంత్రి తెలియజేశారు. మూసీనది పునరుద్ధరణ, ఉద్యోగం, విద్య, గృహనిర్మాణం, విద్యుత్, రైతులు తదితర అంశాల గురించి కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

--బైట్

--ఎంఎస్ఎల్

SONIA

-రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తుందనీ, మాజీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హామీ ఇచ్చారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా సోనియాగాంధీ ప్రజలకు శుభాకాంక్షలు

తెలియజేశారు. అలాగే రాష్టం వేగంగా అభివృద్ధి చెందాలని, ఆకాక్షించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో సోనియా గాంధీ పంపించిన వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సోనియా గాంధీని ఈ వేడుకలకు ఆహ్వానించినప్పటికీ, అనారోగ్య కారణాల వల్ల ఆమె హాజరు కాలేకపోయారు. గడచిన పదేళ్లలో రాష్ట్ర ప్రజలు తమకు అమితమైన గౌరవాన్ని, ప్రేమను అందించారని కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

--ఎం.ఎస్.ఎల్

ADD DAY

-తెలంగాణలో దశాబ్ది ఉత్సవం సందర్భంగా రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ రాధాకృష్ణన్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..తెలంగాణ ఏర్పడిన తర్వాత దశాబ్ది ఉత్సవాలు జరుపుకోవడం తనకు ఆనందం కలిగిస్తుందని అన్నారు. సచివాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జాతీయ పతాకాన్ని ఎగురవేసి అవినీతి నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర హైకోర్టులోనూ, బస్ భవన్ లోనూ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ జాతీయజెండాను ఎగురవేశారు.

--DESK

**BRS**

-ఇటీవల శాసనసభ ఎన్నికల్లో తమ పార్టీ ఎదుర్కొన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి , రాష్ట్ర ప్రజల శ్రేయస్సుకు తమ పార్టీ కట్టుబడి ఉంటుందని,. బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. ఎన్నికల ఫలితాలు తమ లక్ష్యాన్ని అడ్డుకోలేవని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ భవన్ లో జరిగిన దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న ఆయన భవిష్యత్తు బీఆర్ఎస్ పార్టీదేననీ, త్వరలోనే తెలంగాణ లక్ష్యాలు సాధించడానికి కొత్త వ్యూహాలతో సరికొత్త ఉద్యమాలు చేపడుతామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆయన ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**-DESK**

**MLC**

-మహబూబ్ నగర్ స్థానిక సంస్థల నియోజకవర్గానికి జరిగిన శాసనమండలి ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి మొత్తం 763 ఓట్లు సాధించి కాంగ్రెస్ పార్టీకి చెందిన తన ప్రత్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై 108ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ కు చెందిన ప్రస్తుత శాసనమండలి సభ్యుడు కసిరెడ్డి నారాయణ రెడ్డి 2023లో రాష్ట్ర అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో చేరి ఆ పార్టీ నుంచి కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యుడిగా ఎన్నికైన కారణంగా చేసిన రాజీనామాతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమయింది

**-DESK**

**TANK BUND**

-తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ మీద ఈ సాయంత్రం భారీ ఎత్తున వేడుకలు జరగనున్నాయి. పలురకాల తెలంగాణ హస్తకళలు, ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులతో కూడిన 80 స్టాళ్లను ఏర్పాటు చేశారు. 700 మంది కళాకారులతో పలురకాల తెలంగాణ కళారూపాలను ప్రదర్శిస్తారు. ట్యాంక్ బండ్ మీద జాతీయ పతకాలు చేపట్టిన 5 వేల మందితో భారీ ఫ్లాగ్ వాక్, పలు సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తారు. హుస్సేన్ సాగర్ పై ఆకాశంలో పలు రంగులు వెదజల్లే విధంగా బాణాసంచాను కాలుస్తారు.

**--DESK**

ANNOUNCEMENT

-తెలంగాణ వ్యాప్తంగా జరిగిన రాష్ట్ర అవతరణ దశాబ్ధివేడుకలపై ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ విభాగం ఈ రాత్రి 7 గంటల 45 నిమిషాలకు ప్రత్యేక నివేదికను ప్రసారం చేస్తున్నది.

--డెస్క్

DISTRICTS

- రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. జైశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ప్రొఫెసర్ జైశంకర్ విగ్రహానికి అమరవీరుల స్థూపానికి పుష్పాంజలి ఘటించారు.

కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పెద్దపల్లి జిల్లాలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఆ జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఖమ్మంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళ్లర్పించారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆదిలాబాద్ లో జిల్లా కలెక్టర్ రాజార్షిషా జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళ్లర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ అమరవీరులకి నివాళ్లర్పించారు. కామారెడ్డి జిల్లాలోని  సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్ద జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ...రాష్ట్ర సాధనలో పాలుపంచుకున్న ఉద్యమకారులందరికీ అభినందనలు తెలియజేశారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకల్లో కలెక్టర్ వెంకటేష్  ధోత్రే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లాలో  జరిగిన అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై నివేదిక సమర్పించారు. జనగామ్ జిల్లాలో కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ కలెక్టర్ కార్యాలయంలో  తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలు నిర్వహించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న అమరవీరులకు నివాళ్లర్పించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ అవతరణ ఉత్సవాలు జరిగాయి. పలువురు

అధికారులు జిల్లాలోని పలు మండలాల్లోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు.

--PTCS

**CAPITAL**

-ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం -2014 ప్రకారం దేశంలో ప్రగతిపథంలో ఉన్న మెట్రోపాలిటన్ నగరాల్లో ఒకటైన హైదరాబాద్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి రాజధానిగా పదేళ్ల గడువు ఈ రోజుతో ముగిసింది. నేటి నుంచి హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే రాజధానిగా ఉంటుంది.

**-DESK**

TOLL

-ఎన్నికల కారణంగా వాయిదాపడిన టోల్ ఛార్జీల పెంపు ఈ అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే కార్లు, వ్యాన్లు, జీపులకు, ఒకవైపు ప్రయాణానికి టోల్ ఛార్జీలు ఐదు రూపాయల మేరకు పెరగ్గా, రెండు వైపుల ప్రయాణానికి పది రూపాయలుగా పెరగనుంది. అన్ని తేలికపాటి వాణిజ్య వాహనాలకు టోల్ ఫీజు 20 రూపాయలు, బస్సులు, ట్రక్కులకు 35 రూపాయలు, భారీ రవాణా వాహనాలకు 50 రూపాయల మేర పెరిగాయి.

--DESK

WEATHER

-హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఈ సాయంత్రం నుంచి వర్షం కురుస్తోంది. రాబోయే మూడు రోజుల్లో తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తాయని

వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలావుండగా నైరుతి రుతుపవనాలు ..ఆంధ్రప్రదేశ్ లోని రాయలసీమ ప్రాంతాన్ని తాకాయి.

--DESK

PODU LANDS

- అటవీ అధికారులు పోడు భూముల్ని ఆక్రమిస్తే వారిని నిర్బంధిస్తామని సిర్పూర్ శాసనసభ నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే పల్వాయి హరీష్ బాబు హెచ్చరించారు. ఈ రోజు మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లాలో అటవీ అధికారుల వేధింపులు రోజు రోజుకు అధికమవుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు పోడు రైతులకు అండగా ఉంటామని ప్రకటించి, ప్రస్తుతం వారిపై అధికారులతో దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

--PTCS

**ALL INDIA RADIO: HYDERABAD**
**REGIONAL NEWS EVENING BULLETIN DATED 2nd JUNE, 2024**
**JNR: MGL** **PAGE NO: 01.**

## HEADLINES:

1.Telangana celebrated its 10th formation day with grandeur today.

2.Chief minister Revanth Reddy said that government is drafting a comprehensive plan called Green Telangana – 2050, according to which, the state will be divided and developed into three zones.

3. BRS president and former Chief Minister K Chandrasekhar Rao reaffirmed the BRS commitment to Telangana and its people despite recent electoral setbacks, stating that the future belongs to the BRS.

4. Hyderabad ceased to be the common capital of Telangana and Andhra Pradesh from today as per the Andhra Pradesh Reorganisation Act, 2014.